క్లుప్తంగా

బాలికల వసతిగృహం తనిఖీ



వసతిగృహంలో పరిశీలిస్తున్న మెజిస్ట్రేట్ సూరిరెడ్డి

మణుగూరురూరల్: మండలంలోని గుట్టమల్లారం ప్రాంతంలోని ప్రభుత్వ గిరిజన బాలికల సంక్షేమ పాఠశాల, కళాశాల వసతి గృహాన్ని మణుగూరు ఫస్ట్‌క్లాస్ జ్యుడిషియల్ కోర్ట్ మెజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. వసతిగృహ గదులను, పరిసరాలను, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడుతూ.. వారి ప్రతిభాపాటవాలను పరీక్షించారు. విద్యార్థినులు విద్యలో రాణిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిర్ర రవికుమార్, న్యాయవాదులు సర్వేశ్వరరావు, పోశం భాస్కర్, మధుసూధన్ పాల్గొన్నారు.

ఇసుక వేలం

ములకలపల్లి: మండల పరిధిలోని సంజీవ్‌పల్లి శివారులో ఓఇంటి వద్ద రెవెన్యూ శాఖ అధికారులు సీజ్ చేసిన ఇసుకను మంగళవారం బహిరంగ వేలం నిర్వహించారు. ఎనిమిది ట్రాక్టర్ల ఇసుక (24 క్యూబిక్ మీటర్ల)కు ప్రభుత్వ ధర రూ.14,600గా ఖరారు చేయగా.. పూసుగూడెంకు చెందిన భూక్యా నంద రూ.16 వేలకు దక్కించుకున్నాడు. తహసీల్దార్ గుడ్ల పుల్లారావు, డీటీ రాజ్యలక్ష్మి, ఆర్ఐ భద్రు తదితరులు పాల్గొన్నారు.

కరకట్ట పరిశీలన



కరకట్టను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

దుమ్ముగూడెం: మండలంలోని దుమ్ముగూడెం గ్రామంలోని గోదావరి కరకట్టను మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, పైనుంచి వచ్చిన వరదకు కరకట్ట కోతకు గురైంది. అలాగే కరకట్టపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి నావిగేషన్ కెనాల్ కనబడకుండా తుప్పలు, ముల్ల చెట్లు మొలవడంతో కరకట్ట నెర్రెలు బారి బలహీన పడటాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారులు తక్షణమే కరకట్ట మరమ్మతులకు ఎస్టిమేషన్ వేసి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంక అబ్బులు, నాయకులు కనుబుద్ధి దేవ, శిరపు అప్పల రెడ్డి, గడ్డం బాలాజీ, కెల్లశేఖర్, లంకా రాంప్రసాద్, జితేంద్ర పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటుకు మౌనదీక్ష

చర్ల: తెలంగాణా మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చర్లలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో మౌనదీక్ష నిర్వహించారు. దీక్ష విరమించిన అనంతరం మండల అధ్యక్షుడు విస్సా నాగబూషనం మాట్లాడుతూ.. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్నూరుకాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి మున్నూరుకాపు కులస్థుల సంక్షేమం కోసం ఏటా రూ.3 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.15 వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు ఎడ్ల సత్తిబాబు, పటేల్ వెంకటేశ్వరావు, గాలి గోపి, బత్తుల వీరన్న, కవ్వాల రాము, మురళీ, పంజా రాజు పాల్గొన్నారు.

మరమ్మతులు చేపట్టాలి

చండ్రుగొండ: మండలంలోని సీతాయిగూడెంలో ఉన్న వెంగళరాయ సాగర్ మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని టీడీపీ మండల అధ్యక్షుడు వారాది సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ సంధ్యారాణికి వినతిపత్రం అందించారు. ప్రధాన అలుగుకు గండి పడిమూడేళ్లు గడుస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం, దీనివల్ల ఆయకట్టులోని 1000 ఎకరాల పంట ఎండిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు చాపలమడుగు వెంకటేశ్వర్లు, సీహెచ్.రాంబాబు, వినోద్, రాములు, ప్రసాద్, పరమేశ్వరరావు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నాయకులు

మణుగూరుటౌన్: ములకలపల్లి మండలం మాదారంలో మంగళవారం పర్యటించిన మంత్రి పొంగులేటికి జిల్లా నాయకులు వూకంటి గోపాలరావు నివాసంలో భోజనం ఏర్పాట్లు చేయగా.. మణుగూరు ఐఎన్‌టీయూసీ నాయకులు వి.ప్రభాకర్‌రావు నేతృత్వంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఐఎన్‌టీయూసీ యూనియన్ బలోపేతంలో భాగంగా సముచిత స్థానంపై భరోసా ఇచ్చారు. వీరభద్రయ్య, అశోక్, ప్రసాద్, రవీందర్, శంకర్, పి.రమేశ్‌లు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

సారపాక సమగ్రాభివృద్ధికి కార్యాచరణ

- తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



బూర్గంపాడు: ఉప్పసాక గిరిజన ఆశ్రమ పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు

బూర్గంపాడు: పారిశ్రామిక ప్రాంతమైన సారపాక సమగ్రాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెల్లడించారు. సారపాకలోని సుందరయ్యనగర్‌లో పలు అభివృద్ధి పనులను మంగళవారం ప్రారంభించిన ఆయన సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాలకు శంకుస్థాపన చేశాక మాట్లాడారు. రైతాంగానికి రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు.

అనంతరం ఉప్పుసాక గిరిజన ఆశ్రమ పాఠశాలను ఎమ్మెల్యే తనిఖీ చేయగామెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదనే విషయాన్ని గుర్తించి వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీఓ జమలారెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీఓ సునీల్ శర్మ, ఏఈ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మారం వెంకటేశ్వరరెడ్డి, తాళ్లూరి జగదీశ్వర రావు, బత్తుల వెంకటేశ్వర్లు, మహ్మద్‌ఖాన్, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బాదం రమేష్‌రెడ్డి, బెల్లంకొండ రామారావు, ఇంగువ రమేష్ పాల్గొన్నారు.

మణుగూరుటౌన్: మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం 800 కేఎల్ తాగునీటి ట్యాంక్ నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం అమృత్ 2.0 ద్వారా రూ.2.28 కోట్ల వ్యయంతో భగత్‌సింగ్ నగర్‌లో నిర్మించనున్న ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈఈ రంజిత్, శ్రీనివాస్, సత్య, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు తదితరులు తొలుత క్యాంప్ ఆఫీస్‌లో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు పీరినాకి నవీన్, శివసైదులు, నాయకులు సుబ్బారెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, గణేశ్‌రెడ్డి, వీరంకి వెంకట్రావ్, గుడిపూడి కోటేశ్వరరావు, కూచిపూడి బాబు, అబ్దుల్లా, తిరుమలేశ్, గోరంట్ల కనకయ్య, పెనుగొండ సైదులు, దొడ్డపనేని మధు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

కరకగూడెం: మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం పర్యటిస్తారని ఇన్‌చార్జి ఎంపీడీఓ కుమార్ తెలిపారు. వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడమే కాక జీపీల్లో అధికారులతో సమీక్షిస్తారని వెల్లడించారు.

ఓటర్ల సర్వే పక్కాగా ఉండాలి



కరకగూడెం: చిరుమళ్లలో బీఎల్‌ఓతో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగ ప్రసాద్

కరకగూడెం: ఇంటింటా ఓటర్ల సర్వే పక్కాగా జరగాలని కరకగూడెం తహసీల్దార్ నాగ ప్రసాద్ బీఎల్ఓలను ఆదేశించారు.ఈ మేరకు ఆయన మంగళవారం పలు పోలింగ్ కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో జరుగుతున్న ఇంటింటా ఓటర్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో ఉన్న పేర్లు, గ్రామాల్లో ఇళ్లల్లో ఉన్న ఓటరు వివరాలను పక్కాగా పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణ ప్రసాద్,పలు గ్రామ పంచాయతీల కార్యదర్శులు,రెవిన్యూ సిబ్బంది అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: సమర్థవంతంగా ఓటర్ నమోదును పూర్తి చేయాలని మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి బీఎల్‌ఓలకు సూచించారు. మణుగూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయన బీఎల్ఓలతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్లు దైదా రామిరెడ్డి, వేర్పుల రవికుమార్, ఆర్ఐలు, బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండల అభివృద్ధి కార్యాలయ సమావేశంలో మండలంలోని బీఎల్‌ఓలకు ఎస్ఎస్ఆర్ 2025 పై అవగాహన కార్యక్రమాన్ని తహసీల్దార్ అశోక్‌కుమార్ మంగళవారం ఏర్పాటు చేశారు. బీఎల్ఓలు, సూపర్వైజర్లు ఈ సర్వేలో కొత్త ఓటర్ నమోదు, మరణించిన వారి జాబితా, మార్పులు చేర్పులు, డబుల్ ఓటర్లు మొదలగు ఫారమ్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కె.నరసింహారావు, గిర్ధవర్ కె.వెంకటేశ్వరరావు, బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

చర్ల: మిషన్ భగీరథ పథకం కార్మికులకు పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కొలగాని బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఎస్ రామయ్యభవన్‌లో జరిగిన మిషన్ భగీరథ పథకం కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు వేతనాలు చెల్లించకుంటే ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు సోడి పృథ్వీ, రావుల కిశోర్, బి.వినోద్‌కుమార్, కనితి రాజేష్, కుసిని నవీన్, బుర్రా లీలావాసుగౌడ్, గడిదేశి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారి

రూ.26 వేల వేతనం ఇవ్వాలి

మిషన్ భగీరథ పథకంలో పని చేస్తున్న ప్రతీ కార్మికుడికి నెలకు రూ.26 వేలు చెల్లించాలని ఐఎఫ్‌టీయూ చర్ల మండల కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం చర్లలో తెలంగాణా ప్రగతిశీల మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎన్ రెడ్డి మాట్లాడుతూ.. కార్మికులకు పెట్రోల్ అలవెన్సు చెల్లించాలని, మరణించిన ప్రతీ కార్మికుడి కుటుంబానికి ఆర్థికంగా సాయం అందించడంతో పాటు ఆ కుటుంబంలో ఒకరికి మిషన్ భగీరథ పథకంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు వినయ్, రాజేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ జయంతి

దివంగత భారత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని మంగళవారం పలు చోట్ల వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, అభిమానుల ఆధ్వర్యంలో రాజీవ్ విగ్రహాలు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. టెలీ కమ్యూనికేషన్స్‌లో అనేక గుణాత్మక మార్పులు తెచ్చిన మహనీయుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



చండ్రుగొండ: రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



అన్నపురెడ్డిపల్లి: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



దుమ్ముగూడెం: రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



భద్రాచలంటౌన్: రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



అశ్వాపురం: మొండికుంటలో రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులు..

పొదుపు సంఘాలతో లబ్ధి

దుమ్ముగూడెం: మహిళలు పొదుపు సంఘాలలో చేరి ఆర్థిక లబ్ధిపొందాలని సెర్ప్ ఏపీఎం హేమంతిని మంగళవారం పిలుపునిచ్చారు. లక్ష్మీనగరం ఐటీసీ-బంధన్ కార్యాలయంలో ఒంటరి మహిళా కుటుంబ లబ్ధిదారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పొదుపు సంఘాలలో ఉన్న అవకాశాలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఐటీసి బంధన్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ ఉత్తమ్ మార్టిత్, బ్రాంచ్ మేనేజర్ జె.సాయి కుమార్, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మస్టర్ల కోత సరికాదు

మణుగూరుటౌన్: జీఎం ఆఫీస్ వద్ద పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు అత్యవసరం మేరకు గైర్హాజరైతే.. ఆ రోజుల వేతనాన్ని కాంట్రాక్టర్ వసూలు చేయడం సరికాదని, ఈ పద్ధతిని రద్దు చేయాలని ఏఐటీయూసీ మణుగూరు ఏరియా కార్యదర్శి ఆదర్ల సురేందర్ అన్నారు. మంగళవారం సివిల్ డిపార్ట్‌మెంట్ కార్మికులతో మాట్లాడారు. కార్మికులకు ప్రమాదవశాత్తూ పనిస్థలాల్లో ఏమైనా జరిగితే రిపోర్టులు లేకుండా కేవలం చికిత్సలు చేసి పంపుతున్నారన్నారు. సీఎంపీఎఫ్ చిట్టీలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పాఠశాలకు బియ్యం వితరణ

మణుగూరురూరల్: మండలంలోని సంతోష్‌నగర్ ప్రాంతంలో ఉన్న విద్యాభ్యాస (పూర్వ బాలవెలుగు) పాఠశాలలో మణుగూరు ఏరియా పీకేఓసీ-2 ఉద్యోగి తోట శేఖర్ సతీమణి సంపూర్ణ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలవెలుగు పాఠశాలకు క్వింటా బియ్యంతో పాటు విద్యార్థుల సహపంక్తి భోజనాల కోసం కొంత నగదును అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తోట శేఖర్ కుమారులు ధృవ్ నిఖిత్, కీయాన్ష్, నాయకులు సిల్వేరు గట్టయ్య, సింగరేణి సేవా సమితి సభ్యులు నాసర్‌పాషా, కె.రామాచారి, వరుణ్ తేజ్, మంగీలాల్, పాఠశాల నిర్వాహకులు బి.జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుట్రలు మానుకోవాలి

మణుగూరుటౌన్: నచ్చని కార్మిక సంఘాలను బలహీన పరిచే విధంగా కొందరు అధికారులు చేస్తున్న కుట్రలు మానుకోవాలని టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి హితవు పలికారు. అమ్మవారు, ఇతర అధికారిక కార్యక్రమాలకు సంబంధించి జీఎం లాగానే అన్ని కార్మిక సంఘాల నాయకులను సమానంగా పరిగణించాలని కేపీ యూజీ మైన్ అధికారులకు సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

అశ్వారావుపేటరూరల్: రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పంపిణీ చేశారు. మంగళవారం అశ్వారావుపేటలో జరిగిన రివ్యూ సమావేశం తర్వాత అశ్వారావుపేట నియోజక వర్గానికి సంబంధించి 50 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.11లక్షల14వేల రూపాయాల విలువైన చెక్కులను అందజేశారు.

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టనంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మంగళవారం బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, పెద్దినేని శ్రీనివాస్, బుడగం శ్రీనివాస్, సరేళ్ళ నరేష్, కోటేష్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ గౌడ్, వెంకటరెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. మరోవైపు, రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు.



దుమ్ముగూడెం: సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు

దుమ్ముగూడెం: మండలంలోని దబ్బనూతుల గ్రామానికి చెందిన తామ మంగరాజుకు సీఎంఆర్ఎఫ్ చెక్కును భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మంగళవారం అందజేశారు. మెడికల్ ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.22,500 మంజూరు కాగా చెక్కును బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా శివాజీ, తోట రమేష్, మాజీ ఎంపీటీసీ సోడి తిరుపతి రావు, పాయం వెంకటేష్, కణితి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీపై ఫిర్యాదుల స్వీకరణ



నర్సాపురంలో రైతు నుంచి ఫిర్యాదు స్వీకరిస్తున్న ఏఓ నవీన్‌కుమార్

దుమ్ముగూడెం: రుణమాఫీపై సందేహాల నివృత్తి, ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నర్సాపురం రైతువేదికలో మంగళవారం ఫిర్యాదుల స్వీకరించారు. మండల వ్యవసాయాధికారి నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. నేటి నుండి మండలంలోని నర్సాపురం, గంగోలు, పెద్దనల్లబల్లి, మహాదేవపురం, లచ్చిగూడెం రైతు వేదికల వద్ద రుణమాఫీ కానీ రైతులు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు హసీనా, బాలాజీ, ప్రవీణ్, వినీల, సాహిత్యలు పాల్గొన్నారు.

చండ్రుగొండ: రూ.2 లక్షలకు పైబడి ఉన్న వ్యవసాయ రుణాన్ని రైతులు చెల్లిస్తే రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయశాఖ ఉప సంచాలకుడు అఫ్జల్ బేగం తెలిపారు. చండ్రుగొండలోని రైతువేదికలో మంగళవారం రుణమాఫీ కాని రైతులకు నిర్వహించిన ప్రజావాణిలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు దారా వెంకటేశ్వరరావు, మేడా మోహన్‌రావు, నల్లమోతు వెంకటనారాయణలు ఏడీఏను కలిసి రుణమాఫీపై మాట్లాడారు. కార్యక్రమంలో ఏఓ వినయ్, ఏఈఓలు విజయ్, భాను, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

భద్రాచలంటౌన్: గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీల అప్పీళ్లను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఐటీడీఏ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.రాజు మాట్లాడుతూ.. తెలుగు, హిందీ భాషా పండితుల నుంచి ఆన్లైన్ ద్వారా గాని, మ్యాన్యువల్‌గా గాని ఆప్షన్లు తీసుకున్న తర్వాతనే పాఠశాలలు కేటాయించాలని కోరారు. ఐటీడీఏ కార్యాలయంలో అప్పీళ్లను స్వీకరించడానికి అధికారులు లేకపోవడం నిరాశకు గురు చేసిందన్నారు. బదిలీల్లో ఆప్షన్ల కేటాయింపునకు సంబంధించి సీనియారిటీకి ప్రాధాన్యతనిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.బాలు, ఉపాధ్యాయ దర్శిని పత్రికా సంపాదకులు మునిగడప రామాచారి, ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

దోషులను కఠినంగా శిక్షించాలి



మణుగూరురూరల్: నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మణుగూరుటౌన్: కలకత్తా నగరంలో వైద్య విద్యార్థినిపై లైంగికంగా దాడి చేసి హత్య చేసిన కిరాతకులకు కఠినంగా శిక్షించాలని కోరుతూ.. సీపీఐ మణుగూరు ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, సీపీఐ మణుగూరు మండల, పట్టణ కార్యదర్శి జంగం మోహన్ రావు, దుర్గ్యాల సుధాకర్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సర్వర్, గడ్డం వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సీతారాములు, తోట రమేశ్, మంగి వీరయ్య, బోలగాని సమ్మక్క ప్రమీల, పాయం లక్ష్మి, సుజాత, బేబి రాణి, వజ్జా వెంకటేశ్వర్లు, కన్నెబోయిన ప్రసాద్, ఆదర్ల రాములు, ఉమర్, యనమల సుధాకర్, దుర్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: కలకత్తాలో వైద్యవిద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని పీఓడబ్ల్యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి సున్నం భూలక్ష్మి, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం ప్రణయ్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు పీఓడబ్ల్యూ, పీడీఎస్‌యూ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థినులతో నిరసన ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేడ్కర్ సెంటర్ వరకు కొనసాగింది. అంబేద్కర్ సెంటర్‌లో సున్నం భూలక్ష్మి, దుర్గం ప్రణయ్‌లు మాట్లాడారు. నాయకులు రాపర్తి లక్ష్మి, నరసమ్మ, పుష్ప, రజిత, శాంతకుమారి, ఇఫ్టూ నాయకులు నాసర్‌పాషా, ఎం.నాగేశ్వరరావు, మంగీలాల్, పీవైఎల్ నాయకులు సాధనపల్లి రవి, ఎన్‌డీ నాయకుడు నాయిని కొండన్న పాల్గొన్నారు.

గురుకులం ప్రిన్సిపాల్‌గా సమ్మయ్య

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణం చర్ల రోడ్డులోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్‌గా రాజా సమ్మయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సమ్మయ్యకు అధ్యాపకులతో పాటు పట్టణ మైనార్టీ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

భారత్ బంద్ పాటించాలి

చర్ల: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ 21న నిర్వహించనున్న భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని మంగళవారం చర్లలో జాతీయ మాలమహానాడు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. చర్లలోని అంబేద్కర్ సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ.. బస్టాండ్ సెంటర్, గాంధీసెంటర్, పోలీస్ స్టేషన్ సెంటర్, తహసీల్దార్ కార్యాలయం సెంటర్, యూనియన్‌బ్యాంక్ సెంటర్‌ల మీదుగా సాగింది. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు కొంగూరు రమణారావు, తోటమళ్ల రమణమూర్తి, ఎడ్లేళ్ల గణపతి,మోతుకూరి ప్రభాకర్‌రావు, మైసా ప్రభుదాసు, నిట్టా అబ్బులు, బోళ్ల వినోద్, చీదరగడ్డ రవికుమార్, తోటమళ్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బేషరతుగా రుణమాఫీ చేయాలి

బూర్గంపాడు: రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రూ 2లక్షల వరకు రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు డి.పున్నంచంద్ డిమాండ్ చేశారు. మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో కుంటి సాకులు చెబుతూ మాఫీ చేయకపోవడాన్ని విమర్శించారు.